www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 255 | శనివారం | 15- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## సోషల్ జస్టిస్ డే కాదు... సోషల్ జస్టిస్ బ్లాక్ డే గా పరిగణించాలి మాల సంఘాలు



3

## 19-20 తేదీల్లో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన వారం రోజులైనా ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ఎవరు? కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం ఏప్పుడనే దానిపై సస్పెన్ కొనసాగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈనెల 19, 20 తేదీల్లో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరుగనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన ముగించుకుని శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరుతారు. ప్రధానమంత్రి ఢిల్లీకి రాగానే హెూం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ విభాగం నేతలతో సమావేశమై ముఖ్యమంత్రి ఎంపిక, మంత్రివర్గం కూర్పుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అనంతరం లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఫిబ్రవరి 17న కానీ 18న కానీ

2

## కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి భేటీ



తొలిఅడుగు, చెన్నై: మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షుడు కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి గురువారం భేటీ అయ్యారు. డీఎంకే కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న ఎంఎన్ఎంకు ఒక రాజ్యసభ స్థానం ఇవ్వాలని డీఎంకే నిర్ణయించిన విషయం తెలిసిందే. దేవాదాయ శాఖామంత్రి పీకే శేఖర్‌బాబు మంగళవారం రాత్రి ఆళ్వార్‌పేటలోని ఎంఎన్ఎం కార్యాలయానికి వెళ్లి కమల్‌తో సమావేశమైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో

2

## తెలుగు రాష్ట్రాలను భయపెడుతున్న గులియన్ బారే సింద్రోమ్




తొలిఅడుగు, డెస్క్ : గులియన్ బారే సింద్రోమ్.. ఇంతవరకూ తెలుగు రాష్ట్రాలకు పరిచయమే లేని ఈ పేరు.. ఇప్పుడు వణికిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఒకరిని బలి తీసుకున్న ఈ వ్యాధి..ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ టెన్షన్ పుట్టిస్తోంది. వరుసగా నమోదవుతున్న కేసులు..అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అసలేంటి ఈ "గులియన్ బారే సింద్రోమ్" ? కరోనాలా ఇది కూడా అంటు వ్యాధా..? వైద్యులు ఏమంటున్నారు..? తెలుసుకుందాం..!

ఇప్పటికే బర్డ్‌ఫ్లూతో టెన్షన్ పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను మరింత భయపెడుతోంది గులియన్ బారే సింద్రోమ్ మరో మాయదారి రోగం. ఇప్పటికే మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కలవరం పుట్టిస్తున్న ఈ జీబీఎస్.. ఇటీవల తెలంగాణకు ఎంటర్ అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఇప్పుడు తాజాగా ఈ వ్యాధి ఏపీలో కూడా ప్రవేశించింది. ఏపీలో ప్రస్తుతం 17 గులియన్ బర్రె సింద్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదు అయ్యినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున నమోదు కాగా, కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చొప్పున జీబీఎస్ కేసులు నమోదయ్యాయి.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై క్లారిటీ



తొలిఅడుగు, ఒంగోలు : విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్క శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే

2

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అగ్ర రాజకీయ నేతలంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి

2

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు

2

## స్కూళ్లో మత ప్రచారాలు



తొలిఅడుగు, ఏలూరు : విద్య నేర్పించే గురువు అంటే అందరికీ ఎనలేని అభిమానం ఉంటు ంది. స్కూళ్లో మంచి విద్యా బుద్దులు నేర్పిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట


2

## మరోసారి రెచ్చిపోయిన మోహన్ బాబు బౌన్సర్లు

తొలిఅడుగు, తిరుపతి: నగరంలో మోహన్ బాబు బౌన్సర్లు మరోసారి రెచ్చిపోయారు. ఆయన విద్యాసంస్థల దగ్గర ఉన్న ఓ రెస్టారెంట్‌ను బౌన్సర్లు ధ్వంసం చేశారు. యూనివర్శిటీకి

2

## యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి



- ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్..
- నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించిన సీఎం
- చెల్లికి అండగా ఉంటానన్న లోకేష్
- బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీసిన హెూంమంత్రి



తొలిఅడుగు, అమరావతి : అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు సీఎం. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.

అలాగే యాసిడ్ దాడి ఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. బాధితురాలికి మెరుగైన

2

# 19-20 తేదీల్లో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారం

ఉంటుందని, ఫిబ్రవరి 19న కానీ 20న కానీ ప్రమాణస్వీకారం ఉంటుంది.

– షార్ట్‌లిస్ట్‌లో 15 పేర్లు

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను బీజేపీ షార్ట్‌లిస్ట్ చేసింది. వీరిలో 9 మందిని సీఎం, అసెంబ్లీ స్పీకర్, క్యాబినెట్ స్థానాలకు ఎంపిక చేయనుంది. కాగా, సీఎం రేసులో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ మొదటి స్థానంలో ఉన్నారు. తక్కిన వారిలో పార్టీ ఢిల్లీ విభాగం చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ, బన్సూరి స్వరాజ్, సతీష్ ఉపాధ్యాయ్ తదితరులు ఉన్నారు. ఫిబ్రవరి 5న 70 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 48 స్థానాలకు బీజేపీ సొంతం చేసుకుంది. మరోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆప్ 22 స్థానాలకే పరిమితమైంది.

## కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి భేటీ

మొదటిపేజీ తరువాయి

సమావేశమైనట్లు డిప్యూటీ సీఎం ఉదయనిధి తన ఎక్స్‌పేజీలో పోస్ట్ చేశారు. తాను కమల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నానని, ఆయన తనను సాదరంగా ఆహ్వానించారని, సినిమా, రాజకీయ రంగాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా డీఎంకే కూటమి తరఫున కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లడం ఖాయమైనట్లు స్పష్టమైంది. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం తరపున కమల్ డీఎంకేకు మద్దతు ప్రకటించడంతో పాటు పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. డీఎంకే కూటమికి మద్దతుగా నిలిచి విజయానికి కారణమైన కమల్‌ను పెద్దల సభకు పంపిస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి స్టాలిన్ ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుంది.

# మరోసారి రెచ్చిపోయిన మోహన్ బాబు బౌన్సర్లు




చెందిన నలుగురు విద్యార్థులు టీ తాగేందుకు హోటల్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా బ్యాగ్ తగిలి టీ సాసర్, కప్పులు పగిలిపోయాయి. అయితే డబ్బులు చెల్లిస్తున్న విద్యార్థులను రెస్టారెంట్ సిబ్బంది దుర్భాషలాడారు. ఈ విషయం తెలుసుకున్న మోహన్ బాబు విద్యా సంస్థలకు చెందిన బౌన్సర్లు రెస్టారెంట్‌కు వెళ్లి.. యాజమాన్యంతో గొడవపడి అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ ఘటనపై హోటల్ నిర్వాహకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రెస్టారెంట్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసినా వాళ్లు తీసుకోలేదని తెలిపారు. ఈ ఘటన జరుగుతున్న సమయంలో చుట్టుపక్కల ఉన్నవాళ్లు హోటల్ వద్దకు చేరుకున్నవారిపై కూడా బౌన్సర్లు దాడికి యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న మోహన్ బాబు తనయుడు మంచు మనోజ్ మరికాసేపట్లు రెస్టారెంట్ వద్దకు రానున్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి.. వారితో మాట్లాడి.. హోటల్ నిర్వాహకులకు ఆర్థికంగా సాయం చేయనున్నట్లు సమాచారం. అలాగే హోటల్ యాజమాన్యానికి ధైర్యం చెప్పి.. వారికి అండగా నిలబడతానని చెప్పే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. కాగా ఘటనపై ఇంత వరకు కేసు నమోదు కాకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

మొదటిపేజీ తరువాయి

చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. “రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉంది” అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు.

# స్కూళ్లో మత ప్రచారాలు

మొదటిపేజీ తరువాయి

వేసేందుకు కృషి చేస్తుంటారు. అలాగే స్కూళ్లలో మతాలకు చోటు ఉండదు. ఏ మతం వారినైనా ఒకేలా చూస్తారు ఉపాధ్యాయులు. స్కూళ్లలో మత ప్రచాలరాలకు కూడా తావుండదు. కానీ ఓ స్కూళ్లో ఏకంగా ప్రధానోపాధ్యుడే మతప్రచరాలకు తెరలేపాడు. హిందూ దేవుళ్లను కించపరిచేలా బోధనలు చేయడం రచ్చకు దారి తీసింది. అంతే కాకుండా ఆడపిల్లల పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తించాడు ఆ హెడ్మాస్టర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

జిల్లాలోని జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం ఎంపీపీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడి మత ప్రచారాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ అటెండెన్స్, మిడ్ డే మిల్స్ , ఇతర పుస్తకాలలో మతప్రచారాలకు చెందిన వ్యాఖ్యలు రాస్తున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. హిందూ దేవుళ్ళను కించపరుస్తూ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాడు సదరు ప్రధానోపాధ్యాయుడు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం బాగోవడం లేదని హెచ్ఎంకు చెప్పినా కొడుతున్నారని పిల్లలు ఆరోపణలు చేశారు. ఆడ పిల్లలతో అసభ్యకరంగా వ్యాఖ్యలు చేస్తున్నారని హెడ్మాస్టర్‌పై పిల్లల తల్లిదండ్రులు , పిల్లలు ఆరోపించారు. మతపరమైన అంశాలు పిల్లలకు బోధిస్తున్నారంటూ తోటి ఉపాధ్యాయులు చెప్తున్న పరిస్థితి. పిల్లలకు కనీసం ఫ్యానులు కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయాలు తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాలకు చేరుకున్నారు. అయితే అప్పటికే విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు సెలవు పెట్టి వెళ్లిపోయాడు. ఈ వ్యవహారాన్ని మండల విద్యాశాఖ అధికారికి చెప్పినా పట్టించుకోవడంలేదని, ప్రధానోపాధ్యాయుడికి ఎంఈఓ సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇలానే జరిగితే హెడ్మాస్టర్‌ను గ్రామస్తులు తీవ్రంగా హెచ్చరించారు. అయినప్పటికీ ప్రధానోపాధ్యయుడి మారని తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. 2019లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు పడ్డాయి. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం.. ఈ సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. వారికి అండగా నిలబడేందుకు నాటి అధికార ప్రజా ప్రతినిధులు సైతం చొరవ చూపలేదు. అయితే ఒకటి రెండు సార్లు మాత్రం విశాఖపట్నం వేదికగా.. నిరసనలు తెలిపేందుకు గత అధికార పార్టీల నేతలు దీక్షకు దిగి మమ అనిపించారు. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అదీకాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం తనదైన శైలిలో ముందుకు వెళ్తోంది.

# కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శివచరణ్ బాధ్యతలు స్వీకరించారు. హనుమంతరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్‌లో పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా అక్కడ్నుంచే వచ్చారని పేర్కొన్నారు. రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ అనేది మొదటిమెట్టని ఆయన చెప్పుకొచ్చారు. పదవులు వచ్చినా, రాకపోయినా కాంగ్రెస్ శ్రేణులు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..”తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం.

# యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి

మొదటిపేజీ తరువాయి

వైద్యం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. యాసిడ్ బాధితురాలి తండ్రి జనార్ధన్‌కు మంత్రి లోకేష్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. “చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం. అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను” అని మంత్రి భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి మండుపల్లి రాంప్రసాద్‌తో కూడా లోకేష్ మాట్లాడారు. గౌతమి కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి రాంప్రసాద్‌కు మంత్రి లోకేష్ సూచనలు చేశారు.

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలో యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంపల్లెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. యువతి కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు హోంమంత్రి. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. యాసిడ్ దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు.

కాగా..ప్రేమించలేదనే కారణంగా యువతిపై ప్రేమోన్మాది యాసిడ్‌తో దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యూటిషియన్‌గా చేస్తున్న గౌతమి అనే యువతిపై గౌతమ్ యాసిడ్‌తో దాడి చేశాడు. ముందుగా యువతికి బలవంతంగా యాసిడ్ తాగించిన ప్రేమోన్మాది.. ఆపై ఆమె మొహంపై యాసిడ్ పోశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగూరుకు తరలిస్తున్నారు కుటుంబసభ్యులు. కాగా.. యువతిపై యాసిడ్ దాడి చేసిన యువకుడు ప్రీప్లాన్డ్‌గా పురుగులు మందు తాగి మదనపల్లి ఆస్పత్రికిలో చేరాడు. దీంతో





నిందితుడు తప్పించుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సోషల్ జస్టిస్ డే కాదు... సోషల్ జస్టిస్ బ్లాక్ డే గా పరిగనించాలి మాల సంఘాలు



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 14 : మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు జనగామ చౌరస్తా లో డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు దివంగత దామోదరం సంజీవయ్య

జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రిటైర్డ్ ఉపాద్యాయుడు మేకల శంకరయ్య మాట్లాడుతూ సంజీవయ్య హౌనత్యాన్ని కొనియాడారు. సంజీవయ్య ని సమాజం మరచిపోతుందని, తనలాంటి నిజాయతి పరుడు ముఖ్యమంత్రి గా సేవలు చేయడం మాల జాతికి మరియు యావత్ భారత దేశానికీ గర్వకారణం అని అన్నారు.

తదనంతరం షామీమ్ అక్తర్ ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ ప్రతులను దహనం చేయడం జరిగింది. ఇది రాజ్యాంగ విరుద్ధంగా, ఆర్టికల్ 341 కు భంగం కలిగించే విధంగా ఉందని మాల సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు. ఏదైనా రాష్ట్రంలో ఎస్సీ కమిషన్ వెయ్యాలంటే జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతితో వెయ్యాలని తప్ప రాష్ట్రాలకు అలాంటి అనుమతి లేదని, ఇలాంటి కమిషన్ ఇచ్చిన తీర్పును కొట్టివేసి వర్గీకరణ ఆపివేయాలని మరియు ఎస్సీ వర్గీకరణను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి అమోదిస్తూ ఇది సోషల్ జస్టిస్ డే పరిగానిచలనడం సమాంజసం కాదు. ఆ రోజు సోషల్ జస్టిస్ బ్లాక్ డే గా పరిగనించాలని మాల సంఘాలు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణా మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు గునిగంటి నరేష్ . తెలంగాణ జనగామ జిల్లా యువజన అధ్యక్షులు గద్ద సాయికుమార్ , రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ , లింగాలఘనాపురం మండల అధ్యక్షులు ఎడబాట్ల మహేందర్ , మాల కుల నాయకులు మేకల నర్సయ్య , గొల్లపల్లి నర్సింహా , మేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



తొలిఅడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీరామ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు వైరల్, ఫీవర్, జలుబు, దగ్గు, ఆస్తిమ, మలేరియా ,టైఫాయిడ్, అల్సర్, వంటి వాటికి చికిత్స నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, డాక్టర్ నాగమణి, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా గాంధీభవన్లో చిత్రపటానికి నివాళులర్పించిన

– ఎర్రబోలు రాజా రెడ్డి సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ



తొలి అడుగు, సిద్దిపేట, ఫిబ్రవరి 14 : స్వతంత్ర భారతంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడిగా, పరిపాలనా దక్షుడిగా పేరు పొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజిముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా గాంధీభవన్లో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన .

సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజారెడ్డి.. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8, 1972) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు సాదుల సాయి ప్రతాప్ సిద్దిపేట పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మోత్కూరి రవి మోత్కూరి శ్రీనివాస్ యువజన నాయకులు మోత్కూరి యాదగిరి నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.

# మహా కుంభమేళాకు బయలుదేరిన అమనగల్ భక్తులు




తొలి అడుగు, కల్వకుర్తి ఫిబ్రవరి 14: కల్వకుర్తి : అమనగల్ పట్టణం నుంచి ప్రయాగ్రాజ్ మహాకుంభమేళకు పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ ఆధ్వర్యంలో దాదాపు 40 మంది భక్తులు నిన్న రాత్రి బయలుదేరినారు ఈ యొక్క మహా కుంభమేళా ఎంతో పవిత్రమైనదిగా 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఎంతో ప్రత్యేకమైన కుంభమేళ కాబట్టి దేశ దేశాల నుంచి ఎంతోమంది భక్తులు కుంభమేళాకు వస్తున్న సందర్భంగా ఎంతో దూర ప్రయాణం అయిన ఆమనగల్ పట్టణం నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యొక్క యాత్రలో పాల్గొనాలని ఆ పవిత్ర గంగాజలంలో స్నానం ఆడి ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని ఇక్కడి నుంచి బయలుదేరినారు ఇక్కడి నుంచి బయలుదేరిన భక్తులను అమంగల్ సురసముద్రం మైసమ్మ టెంపుల్ నుంచి ఈ యొక్క భక్తులను సాగనంపినారు ఈ యొక్క కార్యక్రమంలో కండే పాండురంగ, మసున గిరి, అప్పి, ఎంగలి రఘు, ఎంగలి యాదగిరి, దోర్నాల గణేష్, కోట రాఘవేందర్, ఎంగలి రమేష్, చెరుకు వెంకటయ్య, కోట అశోక్, ఎంగలి ప్రసాద్, పాలాది శ్రీనివాస్ మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాగృతి మురళి ప్రజా సేవకు అంకితమైన నాయకుడు

తొలిఅడుగుణ జనగామ, ఫిబ్రవరి 14 : తెలంగాణ ఉద్యమ కాలం నుంచి సామాజిక సేవలో తనదైన ముద్రవేసిన పసునూరి మురళి , ప్రస్తుతం తెలంగాణ జాగృతి జనగామ జిల్లా అధ్యక్షునిగా సేవలందిస్తున్నారు. ఉద్యమం నుండి ప్రజాసేవ దిశగా ఆయన చేసిన ప్రయాణం ఎంతో ప్రేరణాత్మకమైనది.

తెలంగాణ ఉద్యమంలో మురళి పాత్ర

కాకతీయ యూనివర్సిటీలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసిన మురళి , ఆపై ఎల్ఎల్బీ చదివి న్యాయ విద్యను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, విద్యార్థులకు, యువతకు నాయకత్వం వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమ సమయంలో మురళి కీలకంగా వ్యవహరించి, అనేక ప్రజా చైతన్య కార్యక్రమాల్లో ముందుండి నడిపించారు.

జాగృతి నాయకుడిగా ఎదుగుదల

కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత, ఆయన తన సొంత జిల్లా జనగామలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ, ప్రజా సంక్షేమంలో పాటుపడ్డారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత , మురళి నిబద్ధతను గమనించి జనగామ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు. సేవా కార్యక్రమాలు మరియు గుర్తింపు జిల్లాలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతను ప్రేరేపించే కార్యక్రమాల్లో ముందుండి నడిపించారు. మురళి సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, ఆయనకు "ఉత్తమ సేవా అవార్డు" ను అందించింది. ఆయన సేవా స్ఫూర్తి, నాయకత్వ నైపుణ్యాల వల్ల "జాగృతి మురళి" అనే పేరును సంపాదించుకున్నారు.

కవిత ఆశీర్వాదం %–% ప్రత్యేక గృహ ప్రవేశం

నిన్న జరిగిన తన నూతన గృహ ప్రవేశ వేడుక సందర్భంగా, కల్వకుంట్ల కవిత స్వయంగా హాజరై మురళి ఆశీర్వచనాలు అందించడమే కాకుండా ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన చారి , ఇతర జాగృతి నాయకులు హాజరై మురళి శుభాకాంక్షలు తెలిపారు.

ముగింపు తెలంగాణ ఉద్యమం నుండి ప్రజాసేవ దిశగా మురళి ప్రయాణం ఎంతో గౌరవప్రదమైనది. సమాజ సేవ, యువతకు మార్గనిర్దేశం, ప్రజా సంక్షేమంలో ఆయన పోషిస్తున్న పాత్ర మరింత ప్రజాదరణ పొందాలని ఆశిద్దాం. "జాగృతి మురళి" గా ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిద్దాం.

# నేటి తరానికి ఆదర్శం ధర్మభిక్షం

తొలిఅడుగు డెస్క్ : ఆయన స్వాతంత్ర్య సమర యోధులు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు. నిజాం వ్యతిరేక ఉద్యమ కారులు. నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ప్రజా మద్దతుతో ఎన్నికై, అత్యంత సామాన్య జీవితం గడిపిన అసామాన్య నాయకులు. ఆయనే బొమ్మగాని ధర్మబిక్షం.. బొమ్మగాని ధర్మబిక్షం యువకుడిగా విద్యార్థి నాయకులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు. ఆర్య సమాజ్ బాధ్యులు. ప్రజా జీవితమే పరమావధిగా ఆజన్మ బ్రహ్మాచారిగా గడిపిన ఆదర్శ నాయకులు. సామా జిక సేవకునిగా, గ్రామీణ పేదల హక్కుల కోసం పోరాటం, యువత, విద్యార్థులు అసంఘటిత కార్మికుల సంఘటితం, పేదలకోసం భూమి, ఇళ్ళు కొనుగోలు లాంటి కార్యక్రమా లలో అకుంఠిత కార్యదీక్ష, అంకిత భావంతో నిరంతరం అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయన నల్లగొండ జిల్లాలోని మునుగోడు మండలం, ఊకొండి గ్రామంలో బొమ్మగాని ముత్తి లింగయ్య గౌడ్, పద్మ దంపతులకు 1922 ఫిబ్రవరి 15లో జన్మించారు. బొమ్మ గాని ధర్మబిక్షం తండ్రి చిన్నవయస్సులో సూర్యాపేటకు వచ్చి స్థిరపడ్డారు. ధర్మభిక్షం సూర్యాపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే జాతీయ భావాలు అలవరుచు కున్నారు. నిజాం పట్టాభిషేక రజతోత్సవాల సందర్భంగా పాఠశాలలో ఉత్స వాలు జరపాలన్న ప్రధానోపాధ్యా యుడి ఆదేశాలను వ్యతిరేకించి తోటి విద్యార్థులతో కలిసి బహిష్కరించారు. సామాజిక రుగ్మతలపై పోరాడటం కోసం తన సహ విద్యార్థులకు శిక్షణనివ్వటానికి విరాళాలు సేకరించి ఒక వసతి గృహం ఏర్పాటు చేశారు. సోవియట్ సోషలిస్ట్ విప్లవం, భారత దేశంలో జరిగిన అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు నల్గొండ జిల్లాలో మొదటి కమ్యూనిస్ట్ సెల్‌ను స్థాపించడానికి ధర్మభిక్షంను ప్రేరేపించాయి. అలా 1942లో సీపీఐలో చేరి,కమ్యూనిస్టు పార్టీతో అనుబంధాన్ని ఏర్పరచుకుని, ధర్మభిక్షం పార్టీలో పనిచేస్తూనే పాత్రికేయులుగా తెలంగాణలోని నాటి ప్రముఖ పత్రికలైన మీజాన్, రయ్యత్, గోల్కొండల్లో పనిచేశారు. నిజాంపై సాయుధ పోరాటం మొదలైన తర్వాత తుపాకి చేత బట్టి యుద్ధరంగంలోకి దిగారు. సాయుధ పోరాటాన్ని విస్తరింప జేశారు. దేశ్‌ముఖ్ వ్యతిరేక పోరాటంలో భాగంగా పేరుమోసిన భూస్వామి విస్నూరు రామచంద్రా రెడ్డికి వ్యతిరేకంగా ధర్మభిక్షం విద్యా సంస్థల్లో నిరవధిక సమ్మెను నిర్వహించి,ఏడాదిన్నర పాటు అజ్ఞాత జీవితం గడిపారు. తర్వాత అరెస్టు కాబడి ఐదేళ్లకు పైగా జైలుశిక్షను అనుభవించారు. సూర్యా పేటలో, చంచల్ గూడ సెంట్రల్ జైలు, ఔరంగాబాద్, జాల్నా జైళ్లలో గడిపారు. స్వాతంత్ర్యం అనంతరం 1952లో తొలిసారిగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు సూర్యాపేట నియోజక వర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు 1957లో నకిరేకల్ నుండి, 1962లో నల్గొండ నుండి ప్రాతినిధ్యం వహించారు. 1991లో, 1996లోనూ ఆయన ఎంపీగా నల్గొండ లోకసభ నియోజక వర్గం నుండి విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. 1996 లో 11వ లోక్‌సభ ఎన్నికలలో నల్లగొండ నుండి 480 మంది ఫ్లోరైడ్ బాధితులు పోటీ చేసినప్పటికి ఆయన 76 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చివరి వరకు పోరాడారు. తెలంగాణ ప్రాంతంలో శ్రమ జీవులను సమైక్య పర్చడంలో, పలు కార్మిక సంఘాల స్థాపనలో ధర్మబిక్షం పాత్ర మారవ లేనిది. పలు కార్మిక సంఘాల స్థాపనలో ధర్మబిక్షం ప్రధాన పాత్ర వహించి 'కార్మిక పక్షపాతి'గా గుర్తింపు తెచ్చు కున్నారు. ధర్మభిక్షం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ భాషల్లో మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. 1951-73లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) జిల్లా మండలి, నల్గొండ కార్యదర్శిగా, 1952-57, 1957-62, 1962-67 ఆంధ్రప్రదేశ్ శాసనసభ శాసన సభ్యులుగా, 1972 నుండి ఆంధ్రప్రదేశ్ సిపిఐ, కార్యవర్గ సభ్యులుగా, 1991లో 10వ లోక్ సభ సభ్యులుగా, 1991-96 సంప్రదింపుల కమిటీ, గ్రామీణాభివృద్ధి శాఖ సభ్యులుగా. 1992-95 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి, సిపిఐ, కార్యవర్గ సభ్యులుగా, 1996 లో 11వ లోక్ సభ సభ్యులుగా, భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ), జాతీయ మండలి సభ్యులుగా పనిచేసిన విశేష అనుభవం గడించారు. నిజాం హయాంలో రైతాంగ ఉద్యమంలో పాల్గొని, భారత ప్రభుత్వం నుంచి తామ్రపత్ర పురస్కారం అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ లో 2019 నవంబర్ 8న రోజున బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ధర్మబిక్షం నీతి, నిజాయితీకి ఆదర్శనీ యుడని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాం శంలో చేర్చాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆ సందర్భం గా అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. జీవితాంతం ప్రజా సేవకే అంకితమై, సోదరుని కుమారున్ని దత్తత తీసుకుని, అవివాహితులుగానే ఉన్నారు. 89 ఏళ్ళ వయసులో ఇంట్లో జారి పడటంతో ఆయన తుంటి ఎముకకు దెబ్బ తగలగా, హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసు పత్రిలో ఫిబ్రవరి 11న శస్త్రచికిత్స జరిపించుకొని, తర్వాత ఊపిరి తిత్తుల సమస్యతో చికిత్స పొందుతూ 2011, మార్చి 26న మరణించారు. పోరాట యోధుని గా, అసామాన్య ప్రజా సేవకునిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారు.

# ప్రపంచ మానవాళికి పెనుసవాళ్లు

తొలిఅడుగు డెస్క్ :ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధికాలంలో ఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతి కష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్-30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది. మరో వైపు ఉక్రెయిన్- రష్యా యుద్ధంతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం ముగింపుకు రావడం చూస్తున్నాం. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు, వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్-30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025 నాటికి మూడు దశాబ్దాలు పూర్తి కావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొన వచ్చును. అత్యంత ప్రమాదకర మానవ హక్కుల హననాలను పరిచయం చేస్తున్న యుద్ధాలతో గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడడంతో పాటు సూడాన్, సిరియా లాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొని ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజా దాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు/పిల్లలు/వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. శరణార్థుల్లో 50 శాతం వరకు ఉక్రెయిన్, సిరియా, అఫ్ఘానిస్థాన్ అభాగ్యుల ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతాల్లో మానవాళి, ముఖ్యంగా పిల్లలు, మహిళలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కొన ఊపిరితో బతుకులు ఈడుస్తున్నారు. ఈ సంక్షోభాలతో ప్రపంచ జనాభా గత కొన్ని ఏండ్లు/మాసాలుగా ప్రభావితం కావడం, చమురు/ఆహార ధాన్యాలు/వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. సిరియాలో ఇటీవల అరాచక పాలన అంతం కావడంతో సత్వరమే ఆ దేశంలో న్యాయం, పునర్నిర్మాణం, వ్యక్తిగత స్వేచ్ఛ, సమాన అవకాశాల కల్పన జరగాలని ఎదురు చూస్తున్నాం. 2024లో హైతీ, మయన్మార్, యెమన్‌లలో ఏర్పడిన అస్థిరత్వానికి అంతర్జాతీయ చొరవతో పాటు 2025 చక్కటి పరిష్కారాలు చూపాలి.

వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్-30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. కలుషిత నీటితో 2.1 బిలియన్ల పేదలు బతుకులు ఈడుస్తున్నట్లు తేలింది.

పురుషులతో సమానంగా మహిళలు, బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, మాతాశిశు బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, మహిళలు/బాలికల కదలికలకు సమాన స్వేచ్ఛ ఇవ్వడం, బాలికలను కార్మికులుగా మార్చడాన్ని నిరోధించడం, బాలికలు/మహిళల అక్రమ రవాణాతో పాటు వేశ్య వృత్తిలోకి నెట్టడం, ఉద్యోగ ఉపాధుల్లో లింగ సమానత్వ వేతనాలు చెల్లించడం, మహిళలకు నిర్ణయాధికారాలు ఇవ్వడం, వంటింటి కుందేలును బయటకు రప్పించడం, మహిళా లోకానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం లాంటి ప్రధాన అంశాల్లో చొరవ చూపడానికి 2025 వేదిక కావాలి. రెండవ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాల నేపథ్యంలో 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం చూసాం. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా అనేక వాంఛనీయ, అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటి వరకు ఐరాస పాత్ర చాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. నేడు జరుగుతున్న రెండు భీకర యుద్ధాలను అదుపు చేయడం, పలు దేశాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కట్టడి చేయడం లాంటివని తక్షణావసరాలుగా ఐరాస భావించి ముందడుగులు వేయాలి.

మనిషి స్థానాన్ని రోబోలు ఆక్రమించనున్నాయి. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగం లేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించే వరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడంతో పెను సంచళనాత్మక నిర్ణయాలు తీసుకోవడం, దక్షణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలలతో పాటు గత కొన్నేళ్లుగా మానవాళిని వెంటాడుతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్య పరిరక్షణ, నీటి కాలుష్యం, నగరాల్లో గాలి కాలుష్యం, నేల ఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవ వైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్ నేరాల విష వలయాలు, అంటువ్యాధుల దాడి, కోవిడ్-19 లాంటి మహామ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్ర ప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమ సుస్థిర భవితను తామే రచించుకోవాలి.

# సంపాదకీయం

జీవుల పుట్టుకకు మూలం

అనంతమైన ఈ విశ్వంలో జీవుల ఆవిర్భావం ఒక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఆ సమయంలో అనేక మంది శాస్త్రవేత్తలు పలు రకాల ఆలోచనలను వెలిబుచ్చారు. కానీ అవి శాస్త్రీయతకు నిలబడలేక పోయాయి. ఈ క్రమంలోనే జీవుల పుట్టుకపై పెద్దఎత్తున చర్చకు దారితీసిన గొప్ప సిద్ధాంతం చార్లెస్ డార్విన్ జీవపరిణామం. ఇది జీవుల పుట్టుక, పూర్వోత్తరాలను ఛేదించడంలో అగ్రభాగాన నిలబడింది. భూమిపై జీవజాల పరిణామ క్రమం ఏ విధంగా జరిగిందనే విషయం మీద పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విజ్ఞాన శాస్త్రంలో దీన్ని ఒక మౌలికమైన భావనగా భావిస్తారు. చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక గొప్ప పకృతివాదిగా పేరుపొందాడు. ఆయన 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లాండులో జన్మించాడు. ఈ రోజున ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా డార్విన్ డే జరుపుకుంటారు. పారిశ్రామిక విప్లవ కాలంలో చార్లెస్ డార్విన్ కన్నా ముందు జీవశాస్త్రంలో అనేక నూతన ఆవిష్కరణలు జరిగినాయి. అయినప్పటికి జీవుల పుట్టుక, పరిణామంపై సమగ్రమైన వివరణ ఇవ్వడంలో సఫలం కాలేకపోయారు. తదుపరి వచ్చిన చార్లెస్ డార్విన్.. మనిషి కోతి నుంచి వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదనే అంశాన్ని తెర మీదికి తెచ్చాడు. ఇది శాస్త్ర ప్రపంచంలో తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసింది. సామాజికంగా, మతపరంగా విపరీతమైన వివాదానికి కూడా దారితీసిందని చెప్పవచ్చు. డార్విన్ సిద్ధాంతం అనేక పరిశోధన, అధ్యయనాలతో రూపుదిద్దుకున్నది. ఊహాత్మక సిద్ధాంతం కాదు. డార్విన్ ప్రకృతి పరిశీలన నిమిత్తం బీగల్ అనే నౌకలో ప్రపంచ యాత్ర చేసి జీవుల భిన్న లక్షణాలపై సమగ్రమైన వివరణ ఇచ్చాడు. ఈ భూమి మీద మానవునితో సహా ఇప్పుడున్న జీవజాతులు యథాతథంగా సృష్టించబడ్డాయన్న వాదనను సవాలు చేశాడు. దీనికి తన జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా పరిష్కారం చూపాడు. అయితే ఆ నాడు జీవ పరిణామ సిద్ధాంతాన్ని సాంప్రదాయవాదులు తిరస్కరించారు. కానీ డార్విన్ పరిణామ క్రమంలో జీవులు ఆవిర్భవించాయని 'జాతుల ఆవిర్భావం' అనే గ్రంథంలో చెప్పాడు. 1859 నవంబర్ 24న 'జాతుల పుట్టుక' (ది ఆరిజిన్ ఆఫ్ ది స్పీసిస్) అనే గ్రంథాన్ని వెలువరించి సంచలనం సృష్టించాడు. ఇది ప్రపంచంలోకెల్లా అత్యంత ప్రభావవంతమైన పుస్తకంగా గుర్తింపు పొందింది. జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు డార్విన్. జీవులలో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలున్న జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో పేర్కొన్నాడు. అంటే మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతిని తట్టుకోగల జీవులు బతుకుతాయాని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు. నాటి మత గ్రంథాలు, సాంప్రదాయవాదులు చార్లెస్ డార్విన్ వాదనను ఎంతగా వ్యతిరేకించినప్పటికీ... జీవుల గురించి అవగాహన చేసుకోవడానికి ఆయన "పరిణామ వాదం" ఎంతగానో దోహదపడింది. మరోవైపు అనేక మంది యువకులు జీవ శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశలో పరిశోధనలు ప్రారంభించడానికి డార్విన్ "నేచురల్ సెలెక్షన్" గ్రంథం స్ఫూర్తినిచ్చింది. అదే విధంగా ఆధునిక జీవ శాస్త్రంలో డార్వినిజం%ి% జీవుల పుట్టుక, పరిణామంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తూ శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేసింది. కానీ భారతదేశంలో కొంత కాలంగా సూడో సైన్స్ మేధావి వర్గం, పాలకవర్గం పలు వేదికల మీద%ి% భారతీయ శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రపంచ శాస్త్ర విజ్ఞానానికి వక్రభాష్యం పలకడం మొదలు పెట్టింది. గతంలో జరిగిన జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో ఓ ప్రముఖ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని మన పురాణాల్లోని "మత్స్యావతారం"గా పేర్కొన్నారు! నాలుగేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రిగా వున్న సత్యపాల్ సింగ్ అయితే ఏకంగా డార్విన్ సిద్ధాంతం తప్పని, దాన్ని సైన్స్ పాఠ్య పుస్తకాల నుంచి తొలగించాలని వాచాలత్వాన్ని ప్రదర్శించారు. ఇలాంటి అసత్య, సూడో సైన్స్ వాదనలు ప్రపంచ శాస్త్ర వారసత్వాన్ని అపహాస్యం చేయడం మినహా మరొకటి కాదు. ఇటువంటివి విన్నప్పుడే మన శాస్త్ర ప్రగతి ఎటు పోతున్నదనే సందేహం కలుగుతుంది. మరోవైపు నూతన విద్యా విధానానికి అనుగుణంగా కేంద్ర విద్యాశాఖ పాఠ్యాంశాల తొలగింపు ప్రారంభించింది. మొన్న ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవపరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడం వివాదంగా మారింది. ఇందుకు అభ్యంతరం తెలుపుతూ 1800 మందికి పైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖలు రాశారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవిర్భావం గురించి ఏం చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వాన్ని ముడి పెడతారేమోనని అనుమానం పలువురిలో రేకెత్తుతున్నది. ప్రకృతికి, జీవులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా నిరూపించి.. మానవ సమాజానికి అనువర్తనం చేసిన గొప్ప శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యార్థుల పాఠ్యాంశంలో భాగం చేసి విస్తృత ప్రాచుర్యం కల్పించాలి. నేటి సాంకేతిక యుగంలో సూడో సైన్స్ వాదనల నుంచి భారత్ బయటపడాలి. శాస్త్ర ప్రగతిని, సైంటిస్టుల సేవలను గుర్తించి, భావి తరాలకు అందించాలి. ప్రశ్నించే తత్వంతో కూడిన పౌర సమాజానికి పునాది వేయాలి. అప్పుడే భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది.

# ఎస్‌యూవీ కార్లలో మొదటి ఎంపిక ఇదే..




తొలిఅడుగు : దేశంలోని కాంపాక్ట్ ాఖఎ సెగ్మెంట్ కస్టమర్ల ఇళ్లలో వేగంగా తన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఆప్షన్‌ల కొరత లేదు. తమ అవసరాన్ని బట్టి మోడల్‌ను కొనుగోలు చేయవచ్చు. అమ్మకాల పరంగా కూడా సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో ఇప్పటికే ఉన్న వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయి. గత నెల (జనవరి) 4 మీటర్ల కంటే తక్కువ పొడవు గల కార్ల విక్రయ నివేదిక వచ్చింది. గత నెలలో టాటా పంచ్ 16,231 యూనిట్లను విక్రయించగా, మారుతి బ్రెజ్జా 14,747 యూనిట్లను విక్రయించింది. ఈసారి కూడా టాటా పంచ్ విక్రయాల పరంగా మారుతి సుజుకి బ్రెజాను వెనుకకు నెట్టింది. పంచ్ ఫీచర్లను తెలుసుకుందాం. పనితీరు కోసం టాటా పంచ్ 1.2 లీటర్ 3 సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌ను కలిగి ఉంది. ఇది 72.5ూూ శక్తిని, 103 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 5 స్పీడ్ గేర్‌బాక్స్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ ఇంజన్ శక్తివంతమైనది. మెరుగైన మైలేజీని కూడా అందిస్తుంది. బ్రేకింగ్ పరంగా కారు బాగుంది. ఇందులో అమర్చబడిన ఈ ఇంజన్ అన్ని రకాల వాతావరణంలో బాగా పని చేస్తుంది. ఇందులో మీరు మంచి శక్తిని పొందుతారు. మీరు డైలీ పంచ్‌ని ఉపయోగిస్తే మీరు మంచి మైలేజీతో పాటు పవర్, సులభమైన రైడ్‌ను అనుభవించవచ్చు. కానీ మీరు ఈ కారును కొనుగోలు చేయడానికి వెళ్ళినప్పుడు ఖచ్చితంగా టెస్ట్ డ్రైవ్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫీచర్లు గురించి మాట్లాడుకుంటే.. పంచ్ రోజువారీ ఉపయోగంలో ఉపయోగపడే అన్ని ముఖ్యమైన లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ కారులో మీరు ఫ్రంట్ 2 ఎయిర్‌బ్యాగ్‌లు, 15 అంగుళాల టైర్లు, ఇంజిన్ స్టార్ట్ స్టాప్, 90 డిగ్రీల ఓపెనింగ్ డోర్లు, సెంట్రల్ లాకింగ్ (కీతో పాటు), వెనుక పార్కింగ్ సెన్సార్,ాదీూంజుదీణ, ఫ్రంట్ పవర్ విండో, టిల్ట్ స్టీరింగ్ వంటి ఫీచర్లను చూడవచ్చు. టాటా పంచ్ భారతదేశంలో ఎక్కువగా విక్రయించబడటానికి ఇదే కారణం. ఈ కారులో 5 మంది కూర్చునే స్థలం ఉంది. చిన్న కుటుంబాలకు ఇది మంచి ఎంపిక. పంచ్ ధర రూ.6.13 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.


# గెలాక్సీ ఎఫ్06 5జి విడుదల




తొలిఅడుగు : సామ్‌సంగ్ భారతదేశంలో అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్ అయిన గెలాక్సీ ఎఫ్06 5జి ని ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. అధిక-పనితీరు మరియు శైలి యొక్క పరిపూర్ణ మిశ్రమంతో 5జి విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి గెలాక్సీ ఎఫ్06 5జి సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎఫ్06 5జి సరసమైన ధరకు పూర్తి 5జి అనుభవాన్ని అందిస్తుంది, 5జి సాంకేతికతను ఎక్కువ మంది వినియోగదారులకు అందుబాటులోకి తెస్తుంది. మరియు దేశవ్యాప్తంగా దాని విస్తృత స్వీకరణను వేగవంతం చేస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి దేశంలో టెలికాం ఆపరేటర్లలో 12 5+ బ్యాండ్‌లకు మద్దతు ఇస్తుంది. తదుపరి తరం కనెక్టివిటీని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించబడిన మా అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయటం పట్ల మేము చాలా సంతోషంగా వున్నాము. డిజిటల్ అంతరాన్ని పూరించటం మరియు సమగ్ర 5జి అనుభవంతో లక్షలాది మంది వినియోగదారులకు సాధికారత అందించటం, అత్యుత్తమ పనితీరు మరియు సరికొత్త స్టైలిష్ డిజైన్‌తో లక్షలాది మంది వినియోగదారులను శక్తివంతం చేయడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి ను కేవలం రూ. 9499 ప్రారంభ ధరకు విడుదల చేసాము. గెలాక్సీ ఎఫ్06 5జి తో, మేము కేవలం స్మార్ట్‌ఫోన్‌ను మాత్రమే విడుదల చేయటం కాకుండా, ప్రతి భారతీయుడికి కొత్త అవకాశాలను కూడా అందిస్తున్నాము  అని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు. టెలికాం ఆపరేటర్లు అందరి వద్ద 12 5జి బ్యాండ్‌లకు మద్దతు ఇచ్చే గెలాక్సీ ఎఫ్06 5జి సాటిలేని కనెక్టివిటీని అందించడానికి నిర్మించబడింది. ఇది వేగవంతమైన డౌన్‌లోడ్ మరియు అప్‌లోడ్ వేగాన్ని అందించడానికి క్యారియర్ అగ్రిగేషన్‌తో వస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి మృదువైన ప్రత్యక్ష ప్రసార మరియు వీడియో కాలింగ్ అనుభవాన్ని అందించడానికి కూడా విడుదల చేయబడింది. గెలాక్సీ ఎఫ్06 5జి 'రిపుల్ గ్లో' ఫినిష్ ను కలిగి ఉంది, ఇది ప్రతి కదలికతో చక్కదనం మరియు అధునాతనతను వెలిగిస్తుంది.

# ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు..?

తొలిఅడుగు : భారతదేశంలో బంగారాన్ని కొనుగోలు చేసే సంప్రదాయం చాలా పాతది. ప్రజలు బంగారం కొని ఇంట్లో భద్రపర్చుకుంటారు. మన దేశంలో బంగారాన్ని పెట్టుబడిగా మాత్రమే కాకుండా సంప్రదాయంగా కూడా చూస్తారు. అందుకే ఏ శుభకార్యమైనా బంగారాన్ని కొనుగోలు చేసే ఆచారం ఉంది. మహిళలకు ఇది అలంకారమైనప్పటికీ, చాలా మంది దీనిని కష్టకాలంలో ఉపయోగపడే ఆస్తులుగా కూడా చూస్తారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని చాలా మంది బ్యాంకు లాకర్‌లో బంగారాన్ని ఉంచుతున్నారు. అయితే ఇంట్లో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చో తెలుసా? పరిమితికి మించి బంగారం ఉంచితే ఏమౌతుందో తెలుసా? బంగారం అమ్మితే పన్ను కట్టాల్సిందేనా? పూర్తి వివరాలు తెలుసుకుందాం. భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచుకోవడానికి పరిమితి ఉంది. దీని ప్రకారం, ఈ పరిమితి స్త్రీలకు, పురుషులకు భిన్నంగా ఉంటుంది. జదీఱ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం, మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు ఈ నిర్ణీత పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఇంట్లో ఉంచుకుంటే, మీరు దానికి సంబంధించిన రుజువును అందించాలి. బంగారం కొనుగోలు మొదలైన వాటికి సంబంధించిన రశీదులు మీ వద్ద ఉండాలి. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వివాహిత మహిళలు తమ వద్ద 500 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు ఈ పరిమితిని 250 గ్రాములు మాత్రమే. అదే సమయంలో, పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతిస్తారు. మీరు డిక్లేర్డ్ ఆదాయం లేదా పన్ను రహిత ఆదాయం నుండి బంగారాన్ని కొనుగోలు చేసి ఉంటే లేదా మీరు చట్టబద్ధంగా బంగారాన్ని వారసత్వంగా పొందినట్లయితే, మీరు దానిపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. నిబంధనల ప్రకారం, నిర్ణీత పరిమితిలో దొరికిన బంగారు ఆభరణాలను ప్రభుత్వం జప్తు చేయదు. కానీ నిర్ణీత పరిమితికి మించి బంగారం ఉంటే, మీరు రసీదును చూపించాలి. బంగారాన్ని ఇంట్లో ఉంచుకోవడానికి పన్ను (పన్ను బంగారం ఆభరణాల హోల్డింగ్స్) లేదు, కానీ మీరు బంగారాన్ని విక్రయిస్తే దానిపై పన్ను చెల్లించాలి. మీరు 3 సంవత్సరాల పాటు ఉంచిన తర్వాత బంగారాన్ని విక్రయిస్తే, దాని నుండి వచ్చే లాభంపై 20 శాతం చొప్పున లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్ను విధించబడుతుంది. మీరు 3 సంవత్సరాలలోపు సావరిన్ గోల్డ్ బాండ్‌ని విక్రయిస్తే, దాని నుండి వచ్చే లాభం మీ ఆదాయానికి జోడిస్తారు. అలాగే మీ పన్ను స్లాబ్ ప్రకారం దానిపై పన్ను విధిస్తారు. సావరిన్ గోల్డ్ బాండ్‌ని 3 సంవత్సరాల తర్వాత విక్రయించినట్లయితే, లాభంపై 20 శాతం ఇండెక్సేషన్, 10 శాతం ఇండెక్సేషన్ లేకుండా పన్ను విధిస్తారు. కానీ మీరు మెచ్యూరిటీ వరకు గోల్డ్ బాండ్‌ని ఉంచుకుంటే, లాభంపై పన్ను ఉండదు.





# బ్రష్ చేసిన వెంటనే నీటితో పుక్కిలిస్తే..



తొలిఅడుగు : ఇప్పటికీ చాలా మందికి దంతాలను శుభ్రం చేసుకునే సరైన పద్ధతి తెలియదు. కొందరు గంటలకొద్దీ టూత్ బ్రష్ ను నోట్లో పెట్టుకుని కాలక్షేపం చేస్తుంటారు. మరికొందరేమో రెప్పపాటు సమయంలో బ్రషింగ్ ముగించేస్తారు. రెండూ ప్రమాదమే. అంతేకాదు తాజాగా డెంటిస్టులు చెప్తున్న మరో కొత్త విషయం వింటే మీరు నిజంగానే ఆశ్చర్యపోతారు. మనం ఏళ్లుగా చేస్తున్న అతి పెద్ద తప్పే మన దంతాల ఆరోగ్యాన్ని పాడు చేస్తుందని తేల్చారు. టూత్ పేస్ట్ తో బ్రష్ చేసిన వెంటనే పేస్ట్ ను ఉమ్మివేసి ఆ తర్వాత నోటిని క్లీన్ చేసుకుంటాం. ఇది సాధారణంగా అందరూ చేసేదే. అయితే, ఇలా చేయడం వల్ల దంతాలను మనమే డ్యామేజ్ చేసుకున్న వారమవుతాం. ఎందుకంటే మనం బ్రషింగ్ కోసం పేస్టును వాడే అతి ముఖ్య కారణాల్లో ఒకటి అందులో ఉండే ఫ్లోరైడ్. ఇది పళ్ల మీద ఉండే ఎనామిల్ ను కాపాడుతూ.. కేవిటీలను రాకుండా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బ్రష్ చేసిన వెంటనే దీనిని దంతాలపై కాసేపు ఉండనివ్వాలని దంత వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోట్లో ఉండే పేస్టు నురగను బయటకు ఉమ్మివేసిన తర్వాత పళ్లపై పేస్టు పలుచటి పొరలాగా కాసేపు ఉండనివ్వాలి. అప్పుడే అందులో ఉండే ఫ్లోరైడ్ పళ్లకు పట్టుకుని ఉండి ఒక కోటింగ్ ను ఏర్పాటు చేస్తుంది. ఇది మన పళ్లకు ఎంతో రక్షణగా పనిచేస్తుంది. తర్వాతి కాలంలో పళ్లు వదులవడం, ఇతరత్రా పళ్ల సమస్యలు వంటివి రాకుండా ఉంటాయట. ఫ్లోరైడ్ అనేది నోటిలో ఉత్పత్తి అయ్యే బ్యాక్టీరియా నుంచి పళ్ల ఎనామిల్ ను రక్షించేది. ఇది ముఖ్యంగా పళ్లపై పసుపు మరకలు రాకుండా చేస్తుంది. ఇదే ఫ్లోరైడ్ ఎక్కువ మొత్తంలో పళ్లను తాకినప్పుడు దాని కారణంగా సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి. టూత్ పేస్టులో ఉండే మేలు చేసే ఫ్లోరైడ్ స్ఫటిక రూపంలో మారిపోయి పళ్ల నిర్మాణంలో కలిసిపోతుంది. అప్పుడది ఫ్లోరాపటైట్ అనే ఖనిజాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఇది కాల్షియం, ఫాస్ఫేట్, అయాన్ లను పంటి మీద కోటింగ్ లా ఉంచుతుంది. దంత వైద్యులు ఫ్లోరైడ్ ను టూత్ పేస్టులో చాలా ముఖ్యమైన పదార్థంగా అభివర్ణిస్తారు. అయితే ఇది పిల్లలు, ఫ్లోరోసిస్ (దంతాలు రంగు మారడం )వంటి సమస్య ఉన్న వారు ఫ్లోరైడ్ కలిగిన టూత్ పేస్టులను వాడకుండా ఉండాలి. పళ్లు తోముకునేటప్పుడు అనుకోకుండా పేస్టును మింగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ ఫ్లోరైడ్ ఉన్న టూత్ పేస్టులను పిల్లలకు ఉపయోగించరాదని వైద్యులు సూచిస్తుంటారు. ఫ్లోరైడ్ లేని టూత్ పేస్టును వాడేటప్పుడు నో రిన్స్ నియమాన్ని పాటించాల్సిన అవసరం లేదు. కానీ, ఫ్లోరైడ్ లేని టూత్ పేస్టులు దంతక్షయం నుంచి పూర్తి స్థాయిలో మీ పళ్లను రక్షించలేదు. అయితే, ఇది రోజూ నోటిని శుభ్రం చేసుకునేందుకు ఒక సాధారణ టూత్ పేస్టులాగా పనిచేస్తుంది.

# నవజాత శిశువులకు కామెర్లు ఎందుకు వస్తాయి..?



తొలిఅడుగు : నవజాత శిశువులలో కామెర్లు సర్వసాధారణం. చాలా సందర్భాలలో అది దానంతట అదే నయమవుతుంది. దీనిని వైద్య పర్యవేక్షణలో సులభంగా నియంత్రించవచ్చు.. కానీ కొన్ని కేసులు తీవ్రంగా మారవచ్చు.. ఇది శిశువుల మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నవజాత శిశువులో కామెర్లు లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. నవజాత శిశువులలో కామెర్లు (జాండీస్) సర్వసాధారణం.. దీనిని చాలామంది పుట్టుకామెర్లు అంటారు. పుట్టిన తర్వాత.. కొన్ని గంటల్లోనే చాలా మంది శిశువుల కళ్ళు పసుపు రంగులోకి మారడం ప్రారంభిస్తాయి.. ఎందుకంటే వారి శరీరంలో ఎక్కువ బిలిరుబిన్ ఏర్పడటం ప్రారంభమవుతుంది.. ఇది నవజాత శిశువులో కామెర్లకు కారణమవుతుంది. సాధారణంగా ఈ సమస్య కొన్ని రోజుల్లోనే నయమవుతుంది. కానీ కొన్నిసార్లు ఇది తీవ్రంగా కూడా మారుతుంది.. అటువంటి పరిస్థితిలో, నవజాత శిశువు సంరక్షణ అవసరం అవుతుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు దీనిపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. నవజాత శిశువులలో కామెర్లు ఎందుకు వస్తాయి..? నివారణ ఎలా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రిలోని పిల్లల విభాగానికి చెందిన డాక్టర్ విపిన్ చంద్ర ఉపాధ్యాయ్ మాట్లాడుతూ.. నవజాత శిశువులలో కామెర్లు రావడానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో, కడుపులో పెరుగుతున్న శిశువు పూర్తిగా అభివృద్ధి చెందదు. గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకోకపోవడం.. లాంటి లక్షణాలు చాలా ఉండవచ్చున్నారు. పుట్టిన తరువాత, శిశువు కాలేయం సరిగా పనిచేయడం ప్రారంభించదు.. పూర్తిగా అభివృద్ధి చెందలేదు. దీని కారణంగా శరీరంలో బిలిరుబిన్ పేరుకుపోతుంది. దీంతో నవజాత శిశువులో కామెర్లు వస్తాయి. నవజాత శిశువులో, ఎక్కువ ఎర్ర రక్త కణాలు ఏర్పడి విచ్ఛిన్నమవుతాయి.. ఇది బిలిరుబిన్‌ను పెంచుతుంది. నవజాత శిశువులో బిలిరుబిన్ పెరిగితే కామెర్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఏదైనా వ్యాధి శరీరానికి ప్రమాదకరమే అయినప్పటికీ.. కామెర్లు 1-2 వారాలలో స్వయంచాలకంగా నయమవుతాయని డాక్టర్ విపిన్ వివరించారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇది తీవ్రమైన పరిస్థితులను కూడా సృష్టిస్తుంది. శరీరంలో బిలిరుబిన్ స్థాయిలు ఎక్కువగా పెరిగితే, అది పిల్లల మెదడును దెబ్బతీస్తుంది.. ఇది మానసిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. కామెర్లు ఎక్కువ కాలం కొనసాగితే, అది కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. బిడ్డకు తరచుగా తల్లిపాలు ఇవ్వడం ద్వారా కామెర్లు త్వరగా నయమవుతాయి. పిల్లలలో కామెర్లు (చర్మం లేదా కళ్ళు పసుపు రంగులోకి మారడం) లక్షణాలు కనిపిస్తే, ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకండి. నవజాత శిశువులలో కామెర్లు చికిత్సకు సూర్యరశ్మిని ఉపయోగించవచ్చు.. కానీ దీనిని వైద్యులు ప్రాథమిక చికిత్సగా సిఫార్సు చేయరు.. కావున ఇలాంటి సందర్భంలో వైద్యులను సంప్రదించడం మంచిది.

# నోటి అల్సర్ వ్యాధులకు ముందస్తు సంకేతం



తొలిఅడుగు : నోటి పూత అనేది ఒక సాధారణ సమస్య. అందుకే చాలా మంది దీనిని తీవ్రంగా పరిగణించరు. ఈ సమస్య ఏ వయసు వారికైనా రావచ్చు. కానీ తరచుగా నోట్లో పుండ్లు, గాయాలు కనిపించడాన్ని తేలిగ్గా తీసుకోకూడదు. ఇది ఓ తీవ్రమైన అనారోగ్య సమస్యకు ముందస్తు సంకేతంగా సూచిస్తుంది. కాబట్టి వీటి గురించి అజాగ్రత్తగా ఉండటం మంచిది. వైద్యుడిని సంప్రదించి అవసరమైన మందులు తీసుకోవాలి. నోటి పూతల అనేది ఒక సాధారణ సమస్య. చాలా మంది దీనిని తీవ్రంగా పరిగణించరు. ఈ సమస్య ఏ వయసు వారికైనా రావచ్చు. సాధారణంగా నోటి లోపల, నాలుకపై లేదా బుగ్గలు, పెదవులు లేదా గొంతు లోపలి భాగంలో ఇవి సంభవిస్తాయి. ఈ గాయాలు, కొన్నిసార్లు చాలా బాధాకరంగా ఉంటాయి. తినడానికి, త్రాగడానికి, మాట్లాడటానికి ఇబ్బందిగా ఉంటాయి. ఈ గాయాలు కొన్ని రోజుల్లోనే వాటంతట అవే నయం అవుతాయి. కానీ ఇలా పదే పదే జరిగితే లేదా ఎక్కువ కాలం నయం కాకపోతే విస్మరించడం ప్రమాదకరం. ఈ గాయాలు శరీరంలోని కొన్ని తీవ్రమైన సమస్యలకు సంకేతం. పదే పదే వచ్చే నోటి పూతల వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం. నోటి పూతలే పదే పదే రావడానికి ప్రధాన కారణం శరీరంలో పోషకాలు లేకపోవడం. విటమిన్ బి12, ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాల లోపం నోటి పూతల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆహారంలో ఈ పోషకాలు లోపిస్తే, అది నోటి పూతలకు దారితీస్తుంది. నోటి పూతలకు మరొక కారణం జీర్ణవ్యవస్థలోని సమస్యలు. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్ణం వంటి కడుపు సమస్యలు శరీరంలో టాక్సిన్స్ స్థాయిలను పెంచుతాయి. ఇది నోటి పూతల ప్రమాదాన్ని పెంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, కడుపు వ్యాధులు, శరీరంలో పిత్తం పెరగడం నోటి పూతలకు కారణమవుతాయి. మీకు జీర్ణ సమస్యలు, తరచుగా నోటి పూతలు వస్తుంటే శరీర అంతర్గత సమతుల్యతలో అంతరాయం కలిగిందనడానికి ఇదొక సూచన.

# కంటి ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్



తొలిఅడుగు : మన కళ్ళు మనకు చాలా విలువైనవి. చూపు స్పష్టంగా ఉండాలంటే విటమిన్ ఎ పోషకం చాలా ముఖ్యం. విటమిన్ ఎ తక్కువైతే కళ్ళు పొడిబారడం, రాత్రిపూట సరిగ్గా కనిపించకపోవడం, చూపు మందగించడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే మన ఆహారంలో విటమిన్ ఎ ఉండేలా చూసుకోవాలి. విటమిన్ ఎ ఎక్కువగా ఉండే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పాలు, జున్ను, పెరుగులో విటమిన్ ఎ తో పాటు జింక్ కూడా ఉంటుంది. జింక్ విటమిన్ ఎ రెటీనాకు చేరడానికి సహాయపడుతుంది. అయితే పాలు, పెరుగును మితంగా తీసుకోవడం మంచిది. పాలకూర, ఇతర ముదురు ఆకుపచ్చ కూరగాయలలో విటమిన్ ఎ తో పాటు లుటీన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి కళ్ళను హానికరమైన కాంతి నుండి రక్షిస్తాయి. ఆకుకూరలను స్మూతీస్‌లో వేసుకోవచ్చు, సలాడ్స్‌లో కలుపుకోవచ్చు లేదా వెల్లుల్లితో కలిపి వండుకోవచ్చు. క్యారెట్లు కంటికి చాలా మంచివి. వీటిలో బీటా-కెరోటిన్ అనే విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి, రేచీకటిని నివారించడానికి, వయసుతో వచ్చే చూపు తగ్గడాన్ని అడ్డుకోవడానికి సహాయపడుతుంది. క్యారెట్లను పచ్చిగా తినొచ్చు, వండొచ్చు లేదా జ్యూస్ చేసుకొని కూడా తాగొచ్చు. చిలగడదుంపల్లో విటమిన్ ఎ చాలా ఎక్కువ. ఒక చిన్న సైజు చిలగడదుంప తింటే చాలు.. రోజుకి కావలసిన విటమిన్ ఎ లో రెండింతల కంటే ఎక్కువ అందుతుంది. వీటిని కాల్చి, మెత్తగా చేసి, లేదా ఫ్రైస్ లాగా కూడా తినొచ్చు. గుడ్లలో కూడా విటమిన్ ఎ ఉంటుంది. ముఖ్యంగా గుడ్డు పచ్చసొనలో ఈ పోషకం ఎక్కువ. గుడ్లలో లుటీన్, జియాక్సంతిన్ కూడా ఉంటాయి. ఇవి మచ్చల క్షీణతను నివారిస్తాయి. చూపును పదునుగా ఉంచుతాయి. గుడ్లను ఉడకబెట్టి, స్క్రాంబుల్డ్ ఎగ్స్ లాగా లేదా ఆమ్లెట్ వేసుకొని తినొచ్చు. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ తో పాటు విటమిన్ ఎ కూడా ఉంటుంది. ఇవి కంటి పొడిబారడాన్ని తగ్గిస్తాయి, కంటి పనితీరును మెరుగుపరుస్తాయి. చేపలు తినని వాళ్ళు చేప నూనె సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ప్రగ్యా జైస్వాల్ మోడల్ గా, నటిగా బాగా ఫేమస్



తొలిఅడుగు, సినిమా : ప్రగ్యా జైస్వాల్ మోడల్ గా, నటిగా బాగా ఫేమస్. ఆమె తెలుగు, తమిళం, హిందీ భాషా చిత్రాలలో ఎక్కువగా నటిస్తుంది. ఆమెకు చిన్నప్పటి నుంచి నటన, నాటకాల పట్ల మక్కువ ఎక్కువ. తెలుగు కంచె, ఓం నమో వెంకటేశాయ, జయ జానకి నాయక, అఖండ, వంటి విజయవంతమైన సినిమాల్లో నటించింది. తెలుగు తన నటనకి అవార్డులు కూడా అందుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.


12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో జన్మించింది ప్రగ్య జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయవంతమైన మోడల్‌గా మారింది. 2014లో కళ మరియు సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది. 2015లో మిర్చి లాంటి కుర్రాడు చిత్రంతో తెలుగు డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ... అదే ఏడాది వచ్చిన కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. కంచె చిత్రానికి 63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూట్, 5వ %ూ××హీూ% ఉత్తమ మహిళా అరంగేట్రం (తెలుగు), సినీమా అవార్డ్స్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ, 18వ ఉగాది పురస్కారాలు ఉత్తమ మహిళా అరంగేట్రం, జీ తెలుగు అప్సర అవార్డులు, 9 జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఉత్తమ తొలి నటి అవార్డులు ఉందుకుంది. తర్వాత తెలుగు ఓం నమో వెంకటేశాయ అనే ఆధ్యాత్మిక చిత్రంలో మెప్పించింది. తర్వాత జయ జానకి నాయక, అఖండ, ఇటీవల దాకు మహారాజ్ వంటి బ్లాక్ బస్టర్స్ సినిమాల్లో నటించింది. మధ్య మధ్యలో గుంటూరోడు, నక్షత్రం, ఆచారి అమెరికా యాత్ర, సన్ అఫ్ ఇండియా చిత్రాల్లో నటించిన అవి ఆకట్టుకోలేకపోయాయి. ప్రస్తుతం అఖండ 2 మూవీలో కథానాయికగా నటిస్తుంది.

# కాంట్రవర్శీలకు విశ్వక్ సమాధానం



తొలిఅడుగు, సినిమా : ఏ బ్యాగ్రౌండ్ లేకుండా ఫిలిం ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తనకంటూ ఒక ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించుకున్నాడు యువ కథానాయకుడు విశ్వక్సేన్. ఇప్పటి యువతకు ప్రతిబింబంలా కనిపించే విశ్వక్.. చాలా అగ్రెసివ్‌గా ఉంటాడు. తన సినిమాలను అతను ప్రమోట్ చేసుకునే తీరు అందరి దృష్టినీ ఆకర్షిస్తుంది. ఏదో ఒక కామెంట్ చేయడం ద్వారా అందరి చూపూ తన వైపు తిప్పుకుంటాడు.కొన్నిసార్లు తన వ్యాఖ్యలు, చర్యలు వివాదాస్పదం అవుతుంటాయి. అవి పబ్లిసిటీకి ఉపయోగపడుతుంటాయి కూడా. ఐతే విశ్వక్ కావాలనే కాంట్రవర్శీలు క్రియేట్ చేస్తాడనే అనుమానాలు కూడా జనాల్లో ఉన్నాయి. 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సహా కొన్ని చిత్రాల విడుదలకు ముందు రాజుకున్న వివాదాల వల్ల ఆయా చిత్రాలకు మంచి పబ్లిసిటీ వచ్చిందన్న అభిప్రాయం ఉంది.తాజాగా 'లైలా' సినిమా రిలీజ్ ముంగిట ఆ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడం.. దీని మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరగడం.. బాయ్‌కాట్ లైలా హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ కావడం.. దీనిపై టీం ప్రెస్ మీట్ పెట్టడం.. ఇదంతా తెలిసిన విషయమే. మీ ప్రతి సినిమా ముంగిట ఈ వివాదాలేంటి, పబ్లిసిటీ కోసం ఇలాంటివి మీరే చేస్తున్నారా అని విశ్వక్‌ను అడిగితే.. "కాంట్రవర్శీలను ఎవరూ కోరి తెచ్చుకోరు. నాకైతే ఇవి వద్దు అనే అనిపిస్తుంది. నా చివరి మూడు సినిమాల విషయంలో వివాదాలేమీ లేవు. 'లైలా' ఈవెంట్లో వేరే నటుడు మాట్లాడిన మాటల మీద వివాదం చెలరేగింది. నేను మూడు నెలలకో సినిమా చేస్తున్నా. ఏదో ఒక సినిమా విషయంలో ఏదైనా జరిగినా సరే ప్రతిసారీ కాంట్రవర్శీ వస్తున్నట్లు అనిపిస్తుంది. రోడ్డు మీద ఎక్కువ తిరిగితేనే కదా ప్రమాదాలు జరుగుతాయి. అలాగే నేను ఎక్కువ సినిమాలు చేయడం వల్ల ఇలా జరుగుతోందేమో. సినిమా వేడుకల్లో ఆర్టిస్టులు, టెక్నీషియన్లు సినిమాల గురించి మాత్రమే మాట్లాడాలని నిబంధన వస్తే సంతోషమే. అది పెద్దవాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయం" అని విశ్వక్ తెలిపాడు.

# ఐశ్వర్య రాజేష్‌ను వేధించిన 'ఎక్స్'



తొలిఅడుగు, సినిమా : ట్రెడిషనల్ హీరోయిన్‌గా ముద్ర పడ్డ ఐశ్వర్యా రాజేష్ లాంటి హీరోయిన్ల గురించి ఎఫైర్ రూమర్లు రావడం అరుదు. ఐశ్వర్య ఫలానా వ్యక్తిలో ప్రేమలో ఉందని కానీ.. 35 ఏళ్ల వయసు వచ్చినా.. పదేళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా.. తన వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడూ పెద్దగా వార్తలు వచ్చింది లేదు. ఐతే ఇప్పుడు ఐశ్వర్యనే స్వయంగా తన ఒకప్పటి రిలేషన్‌షిప్ గురించి మాట్లాడి ఆశ్చర్యపరిచింది. తన మాజీ పార్ట్‌నర్ తనను వేధించిన విషయాన్ని ఆమె వెల్లడించింది. కెరీర్ ఆరంభంలో తాను ఒక వ్యక్తితో ప్రేమలో పడ్డట్లు ఆమె తెలిపింది. కానీ ఆ బంధం ఎక్కువ కాలం నిలబడలేదంది. "లవ్ బ్రేకప్ అయినపుడు వచ్చే బాధ అంటే నాకు చాలా భయం. నేను చాలా ఎమోషనల్. ప్రేమించే సమయం కంటే ప్రేమ లోంచి బయటికి వచ్చేందుకు నేను ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలో నేను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నాను. సినిమాల్లోకి అడుగు పెట్టిన కొత్తలో ఒక వ్యక్తిని ఇష్టపడ్డాను. అతడి నుంచి వేధింపులు ఎదుర్కొన్నా. అంతకంటే ముందు కూడా ఒకసారి అలాంటి ప్రేమను చూశా. రిలేషన్‌షిప్‌లో ఇలా ఎందుకు జరుగుతుంది అని భయపడ్డా. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్నా. నా గత అనుభవాల వల్ల నేను మళ్లీ ప్రేమలో పడాలంటే ఎంతో ఆలోచిస్తున్నా" అని ఐశ్వర్య చెప్పింది. 'రెండుజళ్ళ సీత', 'ఆనంద భైరవి' లాంటి చిత్రాల్లో నటించిన దివంగత తెలుగు నటుడు రాజేష్ తనయురాలే ఐశ్వర్య. ఆమె చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. ఆ తర్వాత కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సినీ నేపథ్యం ఉన్నా సరే.. యుక్త వయసులో ఆమె కొన్ని పార్ట్ టైం ఉద్యోగాలు చేసింది. ఆ తర్వాత అనుకోకుండా సినిమాల్లోకి వచ్చింది. 'కాకా ముట్టై' సహా కొన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించడంతో తన పేరు మార్మోగింది. ఇప్పుడు తమిళంతో పాటు తెలుగులోనూ ఆమె వరుస అవకాశాలందుకుంటోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' ఐశ్వర్య కెరీర్‌కు పెద్ద బ్రేక్ అనే చెప్పాలి.

# మూడో భారతీయుడుకి ద్వారాలు...



తొలిఅడుగు, సినిమా: కమల్ హాసన్ కెరీర్ లోనే అత్యంత దారుణమైన డిజాస్టర్ గా మిగిలిన సినిమాల్లో భారతీయుడు 2 ఒకటి. ఎప్పుడో పాతికేళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ తీయాలనే ఆలోచనతో దర్శకుడు శంకర్ రాసుకున్న అత్తెసరు కథా కథనాలు సూపర్ ఫ్లాప్ ని చేతికిచ్చాయి. అప్పటి నుంచి మూడో భాగం వస్తుందా రాదానే అనుమానాలు అభిమానుల్లో బలంగా ఉన్నాయి.గేమ్ ఛేంజర్ రిలీజ్ కాగానే దీని పనులు మొదలుపెడతానని శంకర్ పలు ఇంటర్వ్యూలలో చెప్పారు ఫ్యాన్స్ అయితే పెద్దగా నమ్మకం పెట్టుకోలేదు. తాజాగా ఇండియన్ 3ని బయటికి తీసుకొచ్చేందుకు లైకా నడుం బిగించిందని సమాచారం.అందులో భాగంగా సెకండ్ పార్ట్ ఆడియో లో మాత్రమే ఉండి సినిమాలో లేని పారా పాటను వీడియో రూపంలో ఇండియన్ 3 విజువల్స్ ని పొందుపరిచి విడుదల చేశారు. ఇది చూస్తే కొంత సానుకూల అభిప్రాయం కలగడం ఖాయం. అసలు కథంతా థర్డ్ పార్ట్ లోనే ఉంది.కేవలం బ్రాండ్ ని క్యాష్ చేసుకోవాలనే అత్యాశతో సాగదీయడంతో అక్కర్లేని రెండో భాగం జనాలను విసిగించింది. అయితే ఎంత కాదనుకున్నా ఇది కమల్ మూవీ కాబట్టి ప్రమోషన్లు చేస్తే జనాన్ని థియేటర్లకు రప్పించే ప్రయత్నం చేయొచ్చు. అందులోనూ స్వతంత్ర పోరాటానికి ముందు సేనాపతి అసలు ఫ్లాష్ బ్యాక్ మొత్తం ఇందులోనే ఉంది. దీనికన్నా ముందు మణిరత్నం తగ్ లైఫ్ విడుదలయ్యాకే ఇండియన్ 3 వదలాలనేది లైకా ఆలోచనగా చెన్నై టాక్. ఎలాగూ తగ్ లైఫ్ మీద పాజిటివ్ వైబ్స్ చాలా ఉన్నాయి. క్రేజ్ కూడా భారీ ఎత్తున నెలకొంది. అది కనక హిట్ అయితే తర్వాత కమల్ మూవీ ఏదైనా ఆటోమేటిక్ గా బజ్ వస్తుంది. అందుకే సారా పాటలో కొత్త సీన్ల తాలూకు క్లిప్పులు కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కాజల్ అగర్వాల్ పాత్ర ఇక్కడే కీలకం కానుంది. అయినా కమల్ లాంటి సీనియర్ స్టార్ కు ఇలాంటి పరిస్థితి రావడం విచిత్రమే. అన్నట్టు ఇండియన్ 3 నేరుగా ఓటిటిలో వస్తుందనే ప్రచారం వట్టిదేనట. థియేటర్ రిలీజ్ కే ప్లాన్ చేస్తున్నారు.

# ఐపీఎల్ అభిమానులకు గుడ్ న్యూస్..



తొలిఅడుగు, :ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ అంటే ఐపీఎల్ మార్చి 22వ తేదీ శనివారం నుంచి ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ఛాంపియన్‌గా ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇక్కడ టోర్నీలో మొదటి మ్యాచ్ ఆడేందుకు పూర్తి హక్కు ఉంది. కోల్‌కతా ఖఖ= సొంత నగరం, దాని హోమ్ గ్రౌండ్ కూడా కోల్‌కతా కావడమే విశేషం. ఖఖ=.. శూా 2025 ప్రారంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అంటే =జదీతో తలపడనుంది. ఐపీఎల్ 2025లో =జదీ కెప్టెన్‌గా రజత్ పాటిదార్ వ్యవహరిస్తారు. గతేడాది రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమ సొంతగడ్డపై తొలి మ్యాచ్ ఆడనుంది. మార్చి 23, ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇది మధ్యాహ్నం జరగనుంది. ఐపీఎల్ షెడ్యూల్‌పై గత కొన్ని రోజులుగా ఊహాగానాలు జరుగుతున్నప్పటికీ బీసీసీఐ మాత్రం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. అయితే, అనధికారికంగా బోర్డు కీలక మ్యాచ్‌ల తేదీలను జట్లతో పంచుకున్నట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. ఫైనల్ మ్యాచ్‌కు మళ్లీ దాని పాత సంప్రదాయాన్ని అనుసరిస్తుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ నగరంలో జరగనుంది. జతీఅఎఎబఓఓ దీనిని నివేదించింది. ఇటువంటి పరిస్థితిలో శూా 2025 ఫైనల్ మే 25 ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనుంది. ఇదే సమయంలో ముంబైలో జనవరి 12న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం) అనంతరం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మార్చి 23 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుందని సూచించగా, బీసీసీఐ తేదీలను స్వల్పంగా సవరించినట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. శనివారం నుండి సీజన్‌ను ప్రారంభించడం బ్రాడ్‌కాస్టర్ల డిమాండ్. దీనికి బోర్డు కట్టుబడి ఉంది. ఒకటి రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్, జైపూర్, గౌహతి, ధర్మశాలలో కూడా ఈ ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ ఈశాన్య నగరాన్ని తమ రెండవ హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకున్నందున గౌహతి శూా మ్యాప్‌లో నేరుగా ఉంటుంది. రాజస్థాన్ జట్టు మార్చి 26, 30 తేదీల్లో గౌహతిలో ఆడనుంది. రెండు మ్యాచ్‌ల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్స్ తలపడాల్సి ఉంది. గత ఏడాది మాదిరిగానే పంజాబ్ కింగ్స్‌కి చెందిన కొన్ని హోమ్ మ్యాచ్‌లకు ధర్మశాల ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సీజన్‌లో ధర్మశాలకు మూడు మ్యాచ్‌లు రావచ్చు. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ హైదరాబాద్‌లో జరుగుతాయి. క్వాలిఫయర్ 2, ఫైనల్ కోల్‌కతాలో జరుగుతాయి.

# ఉసేన్ బోల్ట్ రికార్డును బ్రేక్ చేసిన కుర్రాడు ఎవరు?




తొలిఅడుగు,: డివైన్ ఇహెమ్ బ్రిటన్ నివాసి. అతను 15 ఏళ్ల వయస్సులోనే నిరంతరం రికార్డులను సృష్టిస్తున్నాడు. బద్దలు కొడుతున్నాడు. డివైన్ ఇహెమ్ తన 15 ఏళ్ల వయస్సులో 100 మీటర్ల స్ప్రింట్‌లో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. జమైకాకు చెందిన ఉసేన్ బోల్ట్ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన రన్నర్‌గా గుర్తింపు పొందాడు. ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఉసేన్ 8 సార్లు ఒలింపిక్ పతకాన్ని సాధించాడు. ఇప్పుడు ఉసేన్ బోల్ట్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వ్యక్తిగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్న ఓ యువకుడి గురించి చర్చ జరుగుతోంది. కేవలం 15 ఏళ్లకే ఈ అబ్బాయికి మెరుపు అనే పేరు పెట్టారు. అయితే ఆ బాలుడి టాలెంట్ వల్లే అతనికి ఈ పేరు వచ్చింది. డివైన్ ఇహెమ్ బ్రిటన్ నివాసి. అతను 15 ఏళ్ల వయస్సులోనే నిరంతరం రికార్డులను సృష్టిస్తున్నాడు. బద్దలు కొడుతున్నాడు. డివైన్ ఇహెమ్ తన 15 ఏళ్ల వయస్సులో 100 మీటర్ల స్ప్రింట్‌లో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇహెమ్ ప్రపంచ రికార్డు హోల్డర్ ఉసేన్ బోల్ట్, ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ నోహ్ లీల్స్ (అదే వయస్సు) కంటే వేగవంతమైన సమయాన్ని నమోదు చేశాడు. గత ఆగస్టులో 14 ఏళ్ల వయసులో డివైన్ ఇహెమ్ 100 మీటర్ల రేసును 10.30 సెకన్లలో పూర్తి చేసి జూనియర్ అథ్లెటిక్స్‌లో రికార్డు సృష్టించాడు. అదే వయసులో అథ్లెటిక్స్ దిగ్గజం బోల్ట్ రికార్డు 10.57 సెకన్లు అని చాలామందికి తెలియకపోవచ్చు. ఇహేమ్ తన కెరీర్‌లో తన తల్లి న్కిరుకాకు ఎక్కువ క్రెడిట్‌ని ఇచ్చాడు. చరిత్రలో అత్యంత వేగవంతమైన 15 ఏళ్ల బాలుడిగా రికార్డు సృష్టించినప్పుడు తాను నైజీరియాలో ఉన్నానని పేర్కొన్నారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగే 2028 ఒలింపిక్ క్రీడలలో డివైన్ ఇహెమ్ తనకు అవకాశం వస్తుందని నమ్ముతున్నాడు. జమైకా రన్నర్ ఉసేన్ బోల్ట్ స్పీడ్ చూసి ప్రపంచం అవాక్కైంది. చిరుత వేగంతో పరుగెత్తిన ఉసేన్ బోల్ట్ తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు సృష్టించాడు. 100 మీటర్ల రేసును రికార్డు సమయంలో పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. 15 ఏళ్ల క్రితం 2009 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బోల్ట్ ఈ రికార్డు సృష్టించాడు. 100 మీటర్ల రేసును 9.58 సెకన్లలో పూర్తి చేయడం ద్వారా బోల్ట్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఇప్పుడు చాలా మంది యువ అథ్లెట్లు అతని వేగాన్ని గుర్తు చేస్తున్నారు. నైజీరియాలో జన్మించిన 15 ఏళ్ల బ్రిటిష్ అథ్లెట్ డివైన్ ఇహెమ్ తన వేగంతో రికార్డు సృష్టించాడు. ఈ క్రీడాకారుడు గతేడాది జరిగిన లీ వ్యాలీ అథ్లెటిక్స్ సెంటర్‌లో 100 మీటర్ల రేసును కేవలం 10.30 సెకన్లలో పూర్తి చేశాడు. దీంతో 14 ఏళ్ల వయసులో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు.

# ఐపీఎల్ మ్యాచ్‌లను ఇకపై ఉచితంగా చూడలేరు




తొలిఅడుగు,: భారతదేశంలో స్ట్రీమింగ్ పరిశ్రమను మార్చడానికి ఒక పెద్ద అడుగు పడింది. డిస్నీ-జియో విలీనం తర్వాత కొత్త ప్లాట్‌ఫారమ్ ప్రారంభించబడుతోంది. దీనికి జీఱశీఎశోర్ఘుతీ అని పేరు పెట్టవచ్చు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వీక్షకులు డిస్నీం హాట్‌స్టార్, జియో సినిమా కంటెంట్‌ను పూర్తిగా ఆనందిస్తారు. అంటే డబ్ల్యుపీఎల్, ఐపీఎల్ నుండి 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'ది లాస్ట్ ఆఫ్ అస్', మార్వెల్ సినిమాల వరకు అన్నీ ఒకే చోట కనిపిస్తాయి. డిస్నీ స్టార్ తన (ట్విట్టర్) ఖాతాలో టీజర్ వీడియోను పంచుకున్నారు. అందులో "ది బిగినింగ్ ఆఫ్ ఎ న్యూ ఎరా" అని రాసుకొచ్చారు. ఈ దశ భారతీయ స్ట్రీమింగ్ మార్కెట్‌లో పెద్ద మార్పును తీసుకురాగలదు. నెట్‌ఫ్లిక్స్-ప్రైమ్ వీడియో వంటి పెద్ద కంపెనీలకు గట్టి పోటీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ క్లిప్‌లో స్టార్ ఎమోజీని ఉపయోగించారు. ఇది డిస్నీ-జియో కలిసి కొత్త సూపర్ ప్లాట్‌ఫారమ్‌ను తీసుకురాబోతున్నట్లు స్పష్టం చేస్తుంది. నివేదికల ప్రకారం జీఱశీజఱఅవఘు.. జీఱశీఎశోర్ఘుతీ ప్లాట్‌ఫారమ్‌పై దృష్టి సారించినందున కొత్త చందాదారులను జోడించడం ఆపివేయవచ్చని తెలుస్తోంది.రిలయన్స్-డిస్నీ జాయింట్ వెంచర్ ఇకపై ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల కోసం పూర్తిగా ఉచిత స్ట్రీమింగ్‌ను అందించదు. హైబ్రిడ్ మోడల్‌ను అవలంబిస్తుంది. ఇక్కడ కంటెంట్ వినియోగ పరిమితులను చేరుకున్న తర్వాత సభ్యత్వాలు ప్రారంభమవుతాయని మూడు వర్గాలు గురువారం రాయిటర్స్‌తో తెలిపాయి. రూ. 149 నుండి ప్రారంభమయ్యే ప్లాన్‌లతో కొత్త రీబ్రాండెడ్ స్ట్రీమింగ్ యాప్‌ను కూడా లాంచ్ చేస్తుందని మొదటి సోర్స్ తెలిపింది. భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్, వాల్ట్ డిస్నీ గత సంవత్సరం వి8.5 బిలియన్ల విలీనంలో తమ ఇండియా మీడియా ఆస్తులను కలిపిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్ట్రీమింగ్ నిబంధనలను మార్చాలనే నిర్ణయానికి వచ్చింది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా బిగ్ షాక్..

తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న భారత జట్టు దుబాయ్ వెళ్లనుంది. ఇదే సమయంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఫిబ్రవరి 15న దుబాయ్‌కి వెళ్లే భారత క్రికెట్ ఆటగాళ్లతో వారి కుటుంబాలు వెళ్లలేవని ఒక నివేదిక బయటకు వచ్చింది. ఈ టోర్నీతో తొలిసారిగా బీసీసీఐ కొత్త ట్రావెలింగ్ విధానాన్ని అమలు చేస్తోంది. భారత జట్టు ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. దీని తర్వాత భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ (ఫిబ్రవరి 23), న్యూజిలాండ్ (మార్చి 2)తో తలపడనుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లు ఫిబ్రవరి 19 నుండి పాకిస్తాన్‌లోని మూడు వేదికలలో జరుగుతాయి.పర్యటన వ్యవధి మూడు వారాల కంటే ఎక్కువ కాబట్టి మార్చి 9న జరిగే ఫైనల్‌ను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆటగాళ్లతో పాటు కుటుంబాలను బీసీసీఐ అనుమతించదు. కొత్త రూల్ ప్రకారం.. 45 రోజులు లేదా అంతకంటే ఎక్కువ టూర్‌ల సమయంలో కుటుంబాలు ఆటగాళ్లతో గరిష్టంగా రెండు వారాల పాటు ఉండవచ్చు. ఒక సీనియర్ బిసిసిఐ మూలాధారం అజ్ఞాత పరిస్థితిపై పిటిఐతో మాట్లాడుతూ.. ఏదైనా మారితే అది వేరే విషయం. కానీ ప్రస్తుతానికి ఆటగాళ్లు ఈ పర్యటనలో వారి భార్యలు లేదా భాగస్వాములతో వచ్చే అవకాశం లేదు. ఒక సీనియర్ ఆటగాడు దీని గురించి విచారించగా, ఇదే విధాన నిర్ణయాన్ని అనుసరిస్తామని బీసీసీఐ చెప్పినట్లు తెలుస్తోంది. అతను ఇంకా మాట్లాడుతూ..ఈ పర్యటన ఒక నెల కన్నా తక్కువ సమయం కాబట్టి ఆటగాళ్లతో వారి కుటుంబాలకు ప్రయాణించే అవకాశంలేదు. బీసీసీఐ ఈ నియమం తర్వాత కూడా ఎవరైనా ఆటగాడు తన కుటుంబాన్ని తీసుకుని వస్తే ఆ ఆటగాడే ఆ ఖర్చు భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశాడు.